ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
సోమవారం | 17 | మార్చి | 2025 | పేజీలు: 3

## కాంగ్రెస్ నాయకులపై కేసు నమోదు చేయాలి




బెల్లంపల్లి, మార్చి 16(ప్రజాజ్యోతి) మాజీ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసిన కాంగ్రెస్ నాయకులపై కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం వన్ టౌన్ సీఐ దేవయ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు అరుణ్ కుమార్ మాట్లాడుతూ కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# దుర్వాసన భరించాల్సిందేనా?

### బస్టాండులోనే సెప్టిక్ ట్యాంక్ పార్కింగ్
### దుర్వాసనతో ప్రయాణికులు సతమతం




**ప్రజాజ్యోతి మార్చి 16(చెన్నూరు)** చెన్నూరు బస్టాండునే ఓ ప్రయివేట్ సెప్టిక్ ట్యాంకుకు పార్కింగ్ అడ్డాగా మార్చి, గత సంవత్సర కాలంగా ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇటీవలే మున్సిపాలిటీలో విపరీతంగా విజ్రంభించి ప్రజలు ఆసుపత్రులకే పరిమితం అయి జేబులకు చిల్లులు పెట్టుకోవాల్సిన దుస్థితి నెలకొన్నప్పటికీ, సెప్టిక్ ట్యాంకు నిర్వాహకుడి వద్ద నుండి మామూలుగానే తీసుకుంటూ సంబంధిత అధికారులు కిక్కురుమనకుండా ఉంటున్నారని స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రజారోగ్యాల దృశ్యా సెప్టిక్ ట్యాంకును మున్సిపాలిటీ బయట ఉంచాల్సి ఉన్నప్పటికీ, అత్యంత జనావాస ప్రాంతం అయిన బస్టాండు ప్రాంగణంలోనే సెప్టిక్ ట్యాంకు పార్కింగ్ చేస్తున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం సమంజసం కాదని, కాసుల కోసం ప్రజల ప్రాణాలను పణంగా పెట్టకుండా తక్షణమే బస్టాండ్ నుండి సెప్టిక్ ట్యాంకును దూరంగా పంపించి వేసి, సెప్టిక్ ట్యాంకు నిర్వాహకుడిపై అతనికి సహకరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 16 (ప్రజా జ్యోతి):** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, టాస్క్ ఫోర్స్ ఎస్ఐ లు ఉపేందర్, లచ్చన్న సిబ్బంది తో కలిసి జైపూర్ మండల పరిధిలోని రామారావు పేట గోదావరి నది నుండి గ్రామానికి అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు దాడి చేసి నాలుగు ట్రాక్టర్లు, నలుగురు వ్యక్తులను పట్టుకోవడం జరిగింది. పట్టుబడిన ట్రాక్టర్ డ్రైవర్స్ ను విచారించ గా కొన్ని రోజుల నుండి వారు ట్రాక్టర్ యజమానుల ఆదేశాల మేరకు ఇసుక అక్రమ రవాణా చేస్తున్నాం అని తెలిపారు.పట్టుబడిన నలుగురు వ్యక్తులను,నాలుగు ఇసుక ట్రాక్టర్లను తదుపరి విచారణ నిమిత్తం జైపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు.



## నిరుపేద యువతి పెళ్లికి చేయూత

**కడెం,మార్చి 16 (ప్రజా జ్యోతి):** పేదింటి ఆడపిల్ల పెళ్లికి వారు అండగా నిలిచారు. ఆ నిరుపే ద పెళ్లి కి పెళ్లి పెద్ద అయ్యారు. ఆదివారం కడెం మండలం లోని గండి గోపాల్ పూర్ కు చెందిన చంద్రశేఖర్ – దేవక్క లది నిరుపేద కుటుంబం అయి తే వారి కుమార్తె సుమలత కు పెళ్లి ఖరారు అయి, కుమార్తె వి వాహానికి ఆర్థిక స్థోమత లేక ఇ బ్బంంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉడుంపూర్ మా జీ సర్పంచ్ జొన్నల సావిత్రి – రాజయ్య గుప్తా, మాజీ ఎంపి టిసి కాంగ్రెస్ నాయకులు జొన్న ల చంద్రశేఖర్ గుప్తా లు వివా హానికి హాజరై పెళ్లి కుమార్తెకు మట్టెలు, చీర, గాజులను అం దజేశారు. అనంతరం వివా హంలో పాల్గొని దంపతులను ఆశీర్వదించారు .వారు మంచి మనసును చాటుకున్నారు అ ని పలువురు కొనియాడారు. ఈ కార్య క్రమంలో ధొంతుల శ్రీనివాస్, కాశవేని లింగన్న యాదవ్, కొట్టే రాజన్న, నర్శింహ్మా శాస్త్రి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఇచ్చోడలో ఘనంగా గౌతమ బుద్ధుని విగ్రహం ఆవిష్కరణ



### హాజరైన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఇచ్చోడ రూరల్ మార్చి 16, (ప్రజా జ్యోతి) తతగత్ భగవాన్ గౌతం బుద్ధ మూర్తిని వైభవంగా ఘణంగా ఆవిష్కరించారు. ముందుగా ఇచ్చోడ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు. అనంతరం ప్రధాన రహదారి కూడా పెద్ద ఎత్తున భాజ భజంత్రీలతో శోభయాత్ర

..మిగతా 2లో



## ఓ౦ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ఆదివాసి గిరిజనులు

### పెళ్లి వేడుకలకు రూ 25 వేల ఆర్థిక సహాయం

**ఇచ్చోడ రూరల్ మార్చి 16, (ప్రజాజ్యోతి)** ఆర్థికంగా సామాజికంగా వెను కబడి ఉన్న ఓ కుటుంబం కు ఆదివాసీ గిరిజన మహిళలు అండగా నిలిచారు.ఇచ్చోడ మండలం లోని మేడి గూడ గ్రా మంలో పెళ్లి చేయదానికి నిశ్చ యించిన నిరుపేద కుటుంబా నికి గ్రామ మహిళలు అండగా నిలిచి పెళ్లి పెద్దలు గా నిలిచా రు. ఆదివాసి గిరిజన మహిళ లు అందరు కలిసి పైసా పైసా జమ 25000 వేల రూపాయ లు ఆర్థిక సహాయాన్ని అందిం చి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఆ గిరిజన మహిళ లు ఇచ్చిన ఆర్థిక సహాయం తో పాటు గ్రామస్తులు ఐక్యంగా నిలిచి ఆ పేద కుటుంబం లో పెళ్లి అంగరంగ వైభవంగా జరిపారు.



## రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తులు

### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 16, (ప్రజా జ్యోతి)** రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా ఓ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా పరిధిలోని గిరిజన నిరుద్యోగ యువత ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు అర్హులుగా పేర్కొంది. ఆసక్తి గల అర్హులైన గిరిజన నిరుద్యో గుల ఓబీఎం, ఎంఎస్, ఆన్ లై న్ పోర్ట ల్ టీజీఓ బీఎం ఎంఎస్ఎన్ ఈడబ్ల్యూ, సీజీజీ, జీవోవీ, ఇన్ ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. అర్హత ప్రమా ణాలు, పథకాలు తదితర అన్ని వివరాలు టీ జీ ఓ బీఎంఎంఎస్, సీజీజీ, జీ వోవీ, ఇన్ వెబ్‌సైట్‌లో పొందు పరిచిన వివరాలను పూర్తిస్థా యిలో చదవ వచ్చని తెలిపా రు. ఆసక్తిగల అర్హులైన అభ్య ర్థులు మార్చి ఈ నెల 17 నుంచి వచ్చే నెల ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఇంకా వివరాలకు ఐ.టి. డి.ఎ,ఉట్నూర్ కార్యాలయంలోగానీ, సంబంధిత జిల్లా డీడీ కార్యా లయంలోగానీ సంప్రదించాల్సిందిగా తెలిపారు.



## పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

### లబ్ధి దారునికి సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే

**కడెం మార్చి 16, (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం పేదల ఆరోగ్యానికి పెద్ద పీఠ వేస్తుందని ఖానాపూర్ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ అన్నారు. కడెం మండలంలోని లక్ష్మీనగర్ గ్రామానికి చెందిన సొగ్గల సుధాకర్‌కు ఖానాపూర్ నియోజక వర్గ శాసన సభ్యులు వెడ్మబొజ్జు పటేల్ 45 వేల రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆదివారం ఉట్నూర్ క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా ప నిచేస్తోందన్నారు. ఆపద సమ యంలో సీఎంఆర్ఎఫ్ పేదలకు ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తుందని పేర్కొన్నారు. పే దలఆరోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని తెలిపారు. రా ష్ట్రంలో అత్యధికంగా సీఎం ఆ ర్ ఎఫ్ చెక్కులను అందించా మని తెలిపారు. ఈ కార్యక్ర మంలో పిఏసిఎస్ ఛైర్మన్ ప్ర భాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నా యకులు దాసండ్ల ప్రభాకర్ త దితరులు పాల్గొన్నారు.

# ఇచ్చోడలో ఘనంగా గౌతమ బుద్ధుని విగ్రహం ఆవిష్కరణ

మొదటి పేజీ తరువాయి...

నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని గౌతమ బుద్ధుని పాటలకు నృ త్యాలు చేస్తూ అలరించారు. ఆదివారం ఇచ్చోడ పట్టణ కేం ద్రంలో నూ తనంగా స్థాపించిన తతగత్ భగవాన్ గౌతం బుద్ధ మూర్తి ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి ప్రార్థనలు చేశా రు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ బుద్ధుడు చూపిన మార్గంలో ప్ర తి ఒక్కరూ నడవాలని, గౌతం బుద్ధుని ప్రతిమ చాలా గొప్పద ని ఆయన చూపిన శాంతి మా ర్గంలో ప్రతిఒక్కరూ నడవాలి అని అన్నారు. బోథ్ ని యోజక వర్గంలో ప్రతి మండల కేంద్రం లో బుద్ధ విహార్ నిర్మాణానికి తన వంతు కృషి ఎప్పుడూ ఉంటుందని అన్నారు. బుద్ధ పూర్ణిమ సందర్భంగా ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాల ని, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా నని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ రాథోడ్ సజ న్, అరుణ్ కిల్లారే, బిఆర్ ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఏనుగు కృష్ణా రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు ముండే పాండు రం గ్, బౌద్ధ మహా సభ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు




**బోథ్, మార్చి 16 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రానికి చెందిన చిటికేసి వెంకటేష్ మనువడి మొదటి పుట్టినరోజు వేడుక లను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ పాల్గొన్నరు. అనంతరం పుట్టినరోజు జరుపుకుంటున్న చిన్నారికి ఆశీర్వాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరు లు పాల్గొన్నారు.

# ఐదవ రోజుకు చేరిన నిరసన దీక్షలు

**బోథ్, మార్చి 16 (ప్రజా జ్యోతి)** ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు తీర్పును అమలు చేస్తూ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం శాస్త్రీయ బద్దంగా చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బోథ్ మండల కేంద్రం లో ఆదివారం నాటికి ఐదవ రోజుకు నిరసన దీక్షలు కొనసాగాయి. ఈ నిరసన దీక్షలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కూడాల స్వామి మాదిగ మండల నాయకులు నడికుంట సుభాష్ మాదిగ స్వామి మాదిగ ఎడ్ల దశరథ్ మాదిగ బిక్క రమణయ్య, బీసీ సామాజిక వర్గ నేతలు నాయకులు కొండ కిష్టయ్య, గోలి పోశెట్టి, కామాజి శేఖర్, ఫాయిూమ్ లు తదితరులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మికతోనే ప్రశాంతత

### బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పొన్నలో హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన, కలశ పూజ

**సిరికొండ మార్చి 16, (ప్రజా జ్యోతి)** ఆధ్యాత్మికత లోనే ప్రశాంతత లభిస్తుందని, ప్రతీ ఒక్కరూ ఆ ద్యా త్మికత అలవరుచుకోవా లని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జా దవ్ అన్నారు. ఆదివారం సిరి కొండ మండలంలోని పొన్న గ్రా మంలో నూతనంగా నిర్మించిన హనుమాన్ ఆలయంలో హను మాన్ విగ్రహ ప్రతిష్టాపన, కల శ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే తో పాటు వివిధ మండలాల మా జీ ప్రజా ప్రతినిధులు నాయకు లు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# ఆదిలాబాద్ జిల్లా ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలి

## ఓ నూతన ప్రైవేటు ఆసుపత్రిని ప్రారంభించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 16, (ప్రజా జ్యోతి)** జిల్లా పరిసర ప్రాంతాలలోని ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు ప్రైవేటు ఆసుపత్రి వైద్యులు కృషి చేయాలని ఖానాపూర్ నియోజకవర్గ శాస నసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.ఆదివారం ఆదిలాబా ద్ జిల్లా కేంద్రంలోని విద్యానగ ర్ కాలనిలో నూతన ఓ ప్రైవే టు ఆసుపత్రిను ఎమ్మెల్యే ప్రా రంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోగి ప్రాణాలను కాపాడడం కోసం వైద్యులు చేసే కృషి మరవలేని దని అన్నారు. కరోన కష్టకాలం లో వైద్యులు అందించిన సేవ లు చిర స్మరణీయమని పేరొ న్నారు.1983 సంవత్సరంలో అనాడు బోథ్ ఎమ్మెల్యేగా గెలు పొందిన మర్సుకొల కాశీరాం ని యోజకవర్గ ప్రజలకు మంచి పాలనను అందించారని తెలి పారు. ఆయన మనవరాలు నైతం సుమలత సైతం తాత అడుగు జాడల్లో నడుస్తూ వై ద్య రంగంలో ఈ ప్రాంత ప్రజల కు విశేష సేవలు అందించాలని అన్నారు. పేద ప్రజలకు మెరు గైన వైద్య సేవలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బోథ్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యురాలు నిలబాయి,వైద్యులు నైతం సుమలత, పరి మల శ్యాం ప్రసాద్, ప్రముఖులు, ప లువురు కాంగ్రెస్ పార్టీ నాయ కులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై పూటకో మాట మారుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

## ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ ఆదిలాబాద్‌లో కొనసాగుతున్న రిలే దీక్షలు




**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 16, (ప్రజా జ్యోతి)** ఎస్సీ వర్గీకరణ విషయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి పూటకో మాట మాట్లాడుతున్నారని ఎమ్మార్పీ ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ ఆరోపించారు. అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. ఆదివారం కు ఈ దీక్షలు 5 రోజుకు చేరుకున్నాయి.. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎస్సీ వర్గీకరణ పై సు ప్రీంకోర్టు తీర్పు ఆగస్టు ఒకటిన వచ్చిన నాడు ఒక మాట గత ఏడు నెలలుగా ఎన్నో రకాలు గా ఊసరవెల్లి లాగా మాటలు మారుస్తూ తన సీఎం సీటు కా పాడుకునేందుకు మాలల ఎది గిన స్వార్థ పరుల ఒత్తిడికి భ యపడి అసెంబ్లీలో తన మా ట్లాడిన మాటలకే విలువ ని వ్వకుండా సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం ఇచ్చిన ప్రతి నోటిఫికే ష న్లలో వర్గీకరణను అమలు చేసి మాదిగలకు న్యాయం చే స్తానని మాట తప్పి వేలాది ఉ ద్యోగాల ఫలితాలను ప్రకటించి మాదిగ నిరుద్యోగులకు నమ్మక ద్రోహం చేశారు అని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి ఈనెల 18న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ కు చట్టబద్ధత కల్పిస్తామని,మాట్లాడుతున్నారని, ఆరోజు రేవంత్ రెడ్డి నిజ స్వరూపం బయట పడ బోతోం దని అన్నారు. ఇట్లాంటి పరి స్థితుల్లో వర్గీకరణ ఆపడం కో సం మాలల్లో ఎదిగిన, రాజకీ య, స్వార్థపరులు వివేక్ వెంక టస్వామి కుటుంబం కుట్రలు చేస్తూ ఢిల్లీలో చెక్కర్లు కొడుతు న్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జు న్ ఖర్గే, రాందాస్ అత వాలే, లను కలుస్తూ మాదిగలకు న్యాయబద్ధంగా రావలసిన ఉద్యోగ అవకాశాలను దోచు కుని కొల్ల గొట్టారని విమర్శించా రు. ఇట్లాంటి పరిస్థితుల్లో ఎ మ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు యావత్ జాతి అప్రమ త్తమై, సంఘటితమై, ఎస్సీ వర్గీ కరణకు చట్ట బద్ధత ప్రభుత్వం కల్పించే వరకు ఇకనుండి అ యిన ఇచ్చే ప్రతి ఉద్యోగంలో వర్గీకరణ అమలు చేసేంతవ రకు మాదిగ జాతి అప్రమత్తం గా ఉండాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. ఈ నిరసన దీక్షలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, ఇండ్ల ఎల్లన్నమా దిగ, సందూ రి వినయ్ సాగర్ మాదిగ, ఆరే పల్లి గణేష్ మాది గ, రొడ్డ గంగన్న, ప్రహ్లాద్, గణే ష్, వినయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల నిర్మాణాలు గత ప్రభుత్వంతోనే సాధ్యమైంది

## మాజీ మంత్రి జోగు రామన్న





**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 16, (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రం లో ఆల యాల నిర్మాణం గత బిఆర్ ఎస్ ప్రభుత్వం తోనే సాధ్యం అయిందని, సనాతన ధర్మ సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ భావి తరాలకు వాటి విశిష్టతను తెలియచెప్పాలని మాజీ మంత్రి, బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న అన్నారు. పట్టణంలోని రణదీ వే నగర్ లో నూతనంగా నిర్మిం చనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ భూమి పూ జ శంఖుస్థాపన మహోత్సవా నికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా స్థా నికులు ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. అనంత రం వేద పండితుల మంత్రో చ్చారణల నడుమ పూజాది క్రతువులు నిర్వహించి ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేశా రు. గణపతి పూజ, పుణ్యహా వచనం, నవగ్రహ ఆరాధనా, పుష్పరచన, హెూమాది క్రతు వులను భక్తి ప్రపత్తులతో చేప ట్టడంతో ఆధ్యాత్మిక శోభ నెల కొంది. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగురామన్న మాట్లా డుతూ కాలనీ వాసులంతా ఐ క్యంగా ఉంటూ ఆలయ నిర్మా ణానికి ముందుకు రావడం ప ట్ల అభినందనలు తెలియచే శారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుం దని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు చెడు అలవాట్లను విడనాడి స న్మార్గంలో పయనించాలని, త ద్వారా మెరుగైన సమాజ నిర్మా ణానికి పాటు పడాలని సూచిం చారు. గత ముఖ్యమంత్రి కేసీ ఆర్ కాలనీలలో ఆలయ నిర్మా ణాలతో పాటు ఆధ్యాత్మికత ను పెంచే దిశగా కృషి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో నాయకులు ఇజ్జగిరి నారాయణ, కోవా రవి, దమ్మ పాల్, కొండ గణేష్, నల్ల మ హేందర్, రామేశ్వర్, చిందం శివ కుమార్, తదితరులు పా ల్గొన్నారు.



# వంజరి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**బోథ్, మార్చి 16 (ప్రజా జ్యోతి): బోథ్,పట్టణ వంజరి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బోథ్ పట్టణ నూతన పట్టణ అధ్యక్షులు గా కార్పె శ్రీనివాస్, ఉపాధక్షుడిగా కానుకంటి రమేష్, ప్రధాన కార్యదర్శి గా దొనగిరి రాజు, కోశాధికారి దొనగిరి చరణ్,సభ్యులుగా నామెడ శేఖర్, కార్పె వినోద్, లండేరి నారాయణ, లండేరి రవి, కాలేరి సంతోష్ లు ఎన్నికైనట్లు తెలిపారు.ఈ సందర్బంగా నూతన సంఘం అధ్యక్షుడు కరిపే శ్రీవాస్ మాట్లాడుతూ వంజరి కులం సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిస్కారం అయ్యేవిదంగా కృషి చేస్తానని అన్నారు. 1979 వరకు వంజరి కులం ఎస్టీ జాబితాలో ఉండేదని 44జీవో ప్రవేశపెట్టి వంజరి కులాన్ని బిసి-డి జాబితాలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం చేర్చి ,విద్య, ఉద్యోగాలలో ,సామాజికంగా,ఆర్థికంగా వెనుకబడిన కులాన్ని బిసి జాబితాలో చేర్చడం శోచనీయమన్నారు.అందరి సహాయ సహకారాలతో వంజరి కులస్తుల సమస్యలను పరిస్కారం అయ్యేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని పేర్కొన్నారు. మామీద నమ్మకంతో ఎన్నుకున్నందుకు కులసభ్యులందరి కృతజ్ఞతలు తెలిపారు.**